News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :307 | ఖమ్మం | ఆదివారం,డిసెంబర్ 17, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## డ్రగ్స్ కేసులో ఎంతటివారినైనా

# బొక్కలో వేస్తాం

వ్యవసాయం, విద్యుత్తుపై చెప్పేవన్నీ అబద్ధాలే

వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం

కేసీఆర్ ధర్నాచౌక్‌లో ఆమరణ దీక్ష చేసుకోవచ్చు

సోనియాకు దండం పెట్టి వెన్నుపోటు పొడిచారు

పదేళ్లలో 8వేల మంది రైతుల ఆత్మహత్యలు

కేసీఆర్‌కు పదవులు ఇచ్చిందే కాంగ్రెస్

కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన వ్యక్తి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ



సీకే న్యూస్ హైదరాబాద్ : "నిరంకుశ పాలన ఎప్పటికీ సాగదు,. నియంతృత్వం, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు తీర్పు చెప్పారు. అధికార పక్షం నుంచి ప్రతిపక్షానికి పరిమితం చేశారు. ప్రజా తీర్పును గౌరవించండి.. ఇకనైనా మారండి. లేదంటే ఈ పాత్ర కూడా ఉండదు. అసెంబ్లీ నుంచీ తరిమేస్తారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తమ ఘనతగా చెప్పుకొనే రైతుబంధు, ఉచిత విద్యుత్తుపై చెప్పినవన్నీ అబద్ధాలేనన్నారు. రాష్ట్రంలో పాఠశాలల్లోనూ విచ్చలవిడిగా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నా.. గత ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించిందని, యువతరం నాశనమవుతున్నా మౌనంగా ఉండిపోయిందని ఆరోపించారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. "ఏందిరా ఏందిరా తెలంగాణ! ఎలా మూగబోయింది జనగాణ!! ఏందిరా ఏందిరా తెలంగాణ! యముల పాలవుతోంది మాగాణ!!" అంటూ ప్రముఖ కవి అందెశ్రీ రాసిన కవితతో ప్రసంగం ప్రారంభించిన రేవంత్‌రెడ్డి.. దాదాపు రెండు గంటలపాటు ప్రసంగించారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌లో ఏమైనా మార్పు వస్తుందేమోనని ఆశించానని, కానీ.. బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా మళ్లీ అదే కుటుంబానికి చెందిన వ్యక్తినే ఎన్నుకున్నారని విమర్శించారు.

వివరాలు 2లో..

## 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో

# అంతా విధ్వంసమే



- కరువు, ఆకలిచావులు, వలసలే కనిపించాయి
- గవర్నర్ ప్రసంగం అసత్యాలు, తప్పుల తడక
- 'కరెంటు' అప్పులే చెప్పారుగానీ.. ఆస్తులు చెప్పలే
- అప్పుల నెపంతో 'గృహజ్యోతి'ని ఎగ్గొడతారా?
- శ్వేతపత్రాలను కొత్తగా ప్రకటిస్తే..
- కొండను తవ్వి ఎలుకను పట్టే పరిస్థితీ ఉండదు
- నియంతృత్వంపై మాట్లాడడం మిలీనియం జోక్
- విదేశీ వ్యక్తికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన వారు
- ఎన్నారైల గురించి మాట్లాడమేమిటి?
- ముఖ్యమంత్రి అయినాకైనా మర్యాదగా
- మాట్లాడతారనుకున్నా.. కానీ మారరని తేలింది
- చీమలు పెట్టిన పుట్టలో దూరిన పాము ఆయన
- పంటల బీమా, రైతుబీమాకు తేడా తెలియని వ్యక్తి
- సీఎం అయినందుకు ప్రజలు సిగ్గు పడుతున్నారు
- నాది మేనేజ్‌మెంట్ కోటా అయితే,
- ఆయనది పేమెంట్ కోటా: అసెంబ్లీలో కేటీఆర్

వివరాలు 2లో..

## ఫేక్ వార్తలపై కేసుల్లో హైదరాబాదే టాప్




సీకే న్యూస్ హైదరాబాద్ :తప్పుడు వార్తలకు సంబంధించి నమోదైన కేసుల్లో దేశంలోని 19 మెట్రో నగరాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. 2022 ఏడాదికి సంబంధించి నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడైంది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూర్, ఢిల్లీ, ఘజియాబాద్, హైదరాబాద్, ఇండోర్, జైపూర్, కాన్పూర్, కోచి, కోల్‌కతా, కోజికోడ్, లక్నో, ముంబై, నాగ్‌పూర్, పట్నా, పుణె, సూరత్ తదితర మెట్రో నగరాల్లో 2022లో ఫేక్ న్యూస్‌కు సంబంధించి 97 కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా 57 కేసులు హైదరాబాద్‌లోనే

వివరాలు 2లో..

## కేసీఆర్ కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలి

వారు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు: బండి సంజయ్



సీకే న్యూస్ హైదరాబాద్ :అవినీతి, అరాచకాలతో ప్రజల సొమ్మును దోచుకున్న కేసీఆర్ కుటుంబ సభ్యులతోపాటు బీఆర్ఎస్ నాయకుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి

వివరాలు 2లో..

## క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

22న ఎల్బీ స్టేడియంలో విందుకు సీఎం హాజరు

పకడ్బందీ ఏర్పాట్లు చేయండి: డిప్యూటీ సీఎం భట్టి



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలంటూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. క్రిస్మస్ వేడుకల నిర్వహణపై శనివారం రాత్రి ప్రజాభవన్‌లో

వివరాలు 2లో..

## వచ్చే వేసవిలో తాగునీరందని


# పరిస్థితి ఉండొద్దు

- మంత్రి సీతక్కతో స్మిత సబర్వాల్ భేటీ..
- మిషన్ భగీరథ కార్యకలాపాలపై సమీక్ష
- సెక్రెటరీ హెూదాలో స్మిత సబర్వాల్ హాజరు
- గ్రామాలకు తాగునీరందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన



వివరాలు 2లో..

## తెలంగాణ అసెంబ్లీ డిసెంబర్ 20కి వాయిదా



తెలంగాణ శాసనసభ సమావేశాలు డిసెంబర్ 20వ తేదీకి వాయిదా పడ్డాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై శాసనసభలో చర్చ ముగిసింది. దీంతో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని

వివరాలు 2లో..

## మేడిగడ్డపై సిటింగ్ జడ్జితో విచారణ

అక్రమార్కులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటాం..

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మేడిగడ్డకు తీసుకెళ్తాం

రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలులోకి తెస్తాం..

చక్కెర కర్మాగారాలను పునఃప్రారంభించేందుకు చర్యలు

మెగా డీఎస్సీ వేసి ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తాం..

శాసనమండలిలో ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

సీకే న్యూస్ హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో అవినీతి జరిగినట్లు ప్రజలకు సందేహాలున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దీనిని తేల్చేందుకు సిటింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని, అక్రమార్కులుగా తేలితే చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పనులు అప్పగించిన నాటి ముఖ్యమంత్రి, మంత్రులు,



వివరాలు 2లో..

# 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అంతా విధ్వంసమే

హైదరాబాద్, : మూడు నెలల సమయంలోనే కాంగ్రెస్ పాలన అంతా అట్టర్ ఫ్లాప్ అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అంతా విధ్వంసమే జరిగిందన్నారు. కరువు, ఆకలిచావులు, వలసలే కనిపించాయని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగమంతా అసత్యాలతో, తప్పుల తడకగా ఉందన్నారు. ఇలాంటి ప్రసంగం వినడానికి సభలో ఉన్నందుకు ఒక సభ్యుడిగా సిగ్గు పడుతున్నానని, ఇంతటి దారుణమైన, అపసవ్యపు ప్రసంగం శాసనసభ చరిత్రలో ఎన్నడూ లేదని చెప్పారు. చేయాల్సిన దారుణాలు, ఘాతుకాలన్నీ కాంగ్రెస్ చేసి, నెపాన్ని పదేళ్లు నడిపిన తమ పార్టీపై నెట్టే ప్రయత్నం చేసిందన్నారు. గవర్నర్ దారుణమైన ప్రసంగాన్ని చూసిన తర్వాత రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వ పాలన ఎలా ఉండబోతుందో తమకు, ప్రజలకు అర్థమైందన్నారు. 'విద్యుత్ సంస్థల అప్పుల లెక్కలు చెప్పారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం సృష్టించిన ఆస్తుల విలువ చెప్పలేదు. అప్పుల గురించి చెప్పి కాంగ్రెస్ ప్రకటించిన గృహజ్యోతి గ్యారెంటీని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆనాడు కరెంటు లోటు, అప్పులతో మాకు విద్యుత్ సంస్థలను అప్పజెప్పారు. ఎంతో కష్టపడి ట్రాన్స్‌కో, జెన్‌కో ఆస్తులను పెంచాం. 81 వేల కోట్ల అప్పులున్నాయన్నారు. కానీ, రూ.1,37,571 కోట్లకుపైగా మేం కూడబెట్టిన విద్యుత్ ఆస్తుల గురించి చెప్పడం లేదు. సబ్‌స్టేషన్ల సంఖ్య పెంచాం. విద్యుత్ రంగం గురించి శ్వేతపత్రం ప్రకటిస్తామని అంటున్నారు. కొత్తగా ప్రకటించాల్సిందేమీ లేదు. అన్ని శాఖల శ్వేతపత్రాలు మేం ప్రకటించాం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా బరాబర్ లెక్కలను, కాంగ్రెస్ దురాగతాలను చెబుతామన్నారు. పడావుబడిన భూములు, పాడుబడిన ఇళ్లు, ఆకలి కేకలు, ఆత్మహత్యలు, వలసలు, కరువులు, కర్ఫ్యూలు, ఎన్‌కౌంటర్లు, కరెంటు కోతలు, కటిక చీకట్లు, నెర్రెలు బారిన నేలలు, నెత్తురుగారిన నేలలు... ఇదే కదా ఆనాటి మీ ఘనత వహించిన ప్రభుత్వంలో చూపెట్టిన అద్భుతాలు అని అన్నారు. రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలో ప్రతి రోజూ రెండు బస్సులు ముంబైకి పోతుండేవని చెప్పారు. పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్ హాలీడేలు, సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు, ఇదే నాటి పరిస్థితి అని ఎద్దేవా చేశారు. అప్పట్లో విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న రోశయ్య ఏడాదిన్నరలో కరెంటు సమస్యను పరిష్కరించకపోతే ఉరేసుకుంటానని, సభకు బ్యాగులో ఉరితాడు కూడా తెచ్చుకున్నారని గుర్తు చేశారు. దీనిపై స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ, దివంగత రోశయ్య గురించి ఇప్పుడు ప్రస్తావించటం సబబు కాదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల ఇంటిపేరే మారిపోయిందని, రాంరెడ్డి అనే రైతు 54 బోర్లు వేయటంతో ఆయన ఇంటిపేరు బోర్ల రాంరెడ్డిగా మారిపోయిందన్నారు. గవర్నర్ ప్రసంగంలో పౌరసరఫరాల శాఖలో అప్పులున్నాయని అసత్యాలు చెప్పారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రం దివాలా తీసిందన్నారని, అయితే, ఆ ప్రసంగమే దివాలా రాజకీయ ప్రసంగమని విమర్శించారు.. రైతుల, నిరుద్యోగుల ఆత్మహత్యలు తెలంగాణలో తగ్గాయని.. ఇది తాము చెబుతున్నది కాదని ఎన్‌సీఆర్‌బీ నివేదికలో ఈ విషయం వెల్లడైందన్నారు. కొత్త సచివాలయం, ప్రగతి భవన్, ప్రతి జిల్లాలో కొత్త భవనాలు, కొత్త మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ ఆస్పత్రులు నిర్మించామని వివరించారు. గవర్నర్ ప్రసంగంలో పౌరహక్కులు, నియంతృత్వం, నిర్బంధం గురించి మాట్లాడటం జోక్ ఆఫ్ ది మిలీనియం అని కేటీఆర్ పేర్కొన్నారు. చర్చల కోసం నక్సలైట్లను పిలిచి కాల్చి చంపింది మీరు కాదా? వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లు ఇప్పుడు నీతి మాటలు మాట్లాడితే సరిపోదని విమర్శించారు.

**మంత్రులకు అంత ఉలికిపాటు ఎందుకు?**

తమపై ఆరోపణలు చేస్తుండటంతో కేటీఆర్ ప్రసంగానికి కాంగ్రెస్ సభ్యులు, మంత్రులు అడ్డుతగిలారు. 2014 వరకు తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిందనే కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నామని, విభజన తర్వాత ఏం చేశారో చెప్పమంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తిరిగి తన ప్రసంగాన్ని ప్రారంభించిన కేటీఆర్.. కాంగ్రెస్ గత పాలన గురించి మాట్లాడటం ప్రారంభించారు. దీంతో మళ్లీ భట్టి లేచి.. ప్రస్తుతం ప్రభుత్వం మారిందని, ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామన్నారు. తొలిరోజే కేటీఆర్ దాడి చేయటం సరికాదన్నారు. తిరిగి తన ప్రసంగాన్ని ప్రారంభించిన కేటీఆర్.. మంత్రులందరికీ అంత ఉలికిపాటు ఎందుకన్నారు. పదేళ్ల తమ పాలనను విధ్వంసమంటే... 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలని ప్రశ్నించారు. కల్పించుకున్న భట్టి.. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, స్వేచ్ఛ లేకుండా చేశారని విమర్శించారు. కేటీఆర్ స్పందిస్తూ.. గొంతు పెంచి, దాడి చేసి, గావు కేకలు పెడితే ఎలా.. అధికార పక్షానికి ఇంతటి ఆవేశం పనికిరాదన్నారు. కాంగ్రెసకు 64 మంది సభ్యులుంటే...తాము 39 మంది ఉన్నామని వ్యాఖ్యానించారు.

**ఎన్నారైలకు టికెట్లు అమ్ముకున్నారు**

వంద కోట్ల జనాభాను కాదని బయటి దేశం నుంచి వచ్చిన వారిని పార్టీ జాతీయ అధ్యక్షులుగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నారైల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని కేటీఆర్ అన్నారు. ఎన్నారై అంటే నాన్ రిలయబుల్ ఇండియన్స్ అన్నారని, దీన్నిబట్టి కాంగ్రెస్ పార్టీకి ఎన్నారైలపై ఉన్న ప్రేమ ఏమిటో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నారైలు గుర్తించాలన్నారు. ఎన్నారైలకు టికెట్లు అమ్ముకున్నదెవరో అందరికీ తెలుసన్నారు. సీఎం రేవంత్‌పై విమర్శలు చేస్తూ.. 'సీఎం అయిన తర్వాతైనా మర్యాదగా మాట్లాడతారనుకున్నా. కొంత మందికి అది సాధ్యం కాదు. తెలంగాణ తెచ్చిన నాయకుడ్ని పట్టుకుని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఏక వచనంతో మాట్లాడారు. తెలంగాణను వ్యతిరేకించిన వారిని గారు... అని సంబోధించినప్పుడే సంస్కారం అర్థమైంది. అచ్చోసిన ఆంబోతు అని కూడా అన్నారు. మా భట్టి అన్న, మా శ్రీధరన్న, మా దామోదరన్న, మా ప్రభాకరన్న, మా ఉత్తమన్న, మా కోమటిరెడ్డి వెంట్‌రెడ్డి అన్న.. వీరందరు కలిసి పెట్టిన కాంగ్రెస్ పార్టీలో దూరి ముఖ్యమంత్రి పదవి తీసుకున్న వ్యక్తి చీమలు పెట్టిన పుట్టలో పాముల గురించి మాట్లాడితే చాలా చెండాలంగా ఉంటుంది' అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదని, ఢిల్లీ నామినేట్ చేసిన ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అని సీఎం రేవంత్ ఎద్దేవా చేయటంపై స్పందిస్తూ.. 'నాది మేనేజ్‌మెంట్ కోటా అయితే, ఆయనది పేమెంట్ కోటా. పీసీసీ అధ్యక్ష పదవిని ఢిల్లీలో డబ్బులు పోసి కొన్నాడని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డే గతంలో చెప్పారు. పంటబీమాకు రైతుబీమాకు తేడా తెలియని వ్యక్తి సీఎం అయినందుకు తెలంగాణ ప్రజలు సిగ్గు పడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డ్రగ్స్ కేసులో ఎంతటివారినైనా బొక్కలో వేస్తాం

- మొదటి పేజి తరువాయి

తద్వారా ప్రజాతీర్పును కేసీఆర్ గమనించలేదనే విషయం స్పష్టమవుతోందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రగతి భవన్‌లోకి ప్రవేశం లేదని నాటి హోంమంత్రి మహమూద్ అలీని హోంగార్డు అడ్డుకున్నారని, మరో మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్‌ను వెనక్కి పంపారని పేర్కొన్నారు. ప్రజా గాయకుడు గద్దర్.. సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు ఎండలో గంటల తరబడి నిరీక్షించినా అనుమతించలేదని తప్పుబట్టారు. సీఎంను మంత్రులే కలవలేని పరిస్థితి ఉంటే.. ఇక ప్రజలకు ప్రవేశం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అందుకే ప్రజలకు ప్రవేశం లేని ప్రగతిభవన్ చుట్టూ ఉన్న ఇనుపకంచెలను తొలగించామన్నారు. "మీలాగా నియంతృత్వ పాలన చేయాలనుకుంటే.. ఇప్పుడు అసెంబ్లీలో మిమ్మల్ని ఇలా మాట్లాడే అవకాశం ఇచ్చేవాళ్లం కాదు" అని సీఎం రేవంత్ అన్నారు.

**కుటుంబంపై శ్రద్ధ అమరవీరులపై ఏదీ?**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా తన కుటుంబంపై చూపించిన శ్రద్ధను అమరవీరులపై ఎందుకు చూపించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్‌కు, హరీశ్‌రావుకు మంత్రి పదవులు ఇచ్చారని, కవితను ప్రజలు ఎంపీగా ఓడిస్తే.. ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తు చేశారు. అంతేకాకుండా.. కొవిడ్ సమయంలో రూ.2 వేల మెడిసిన్‌ను రూ.50 వేలకు విక్రయించి రూ.426 కోట్ల నల్లధనంతో పట్టుబడ్డ వ్యక్తికి రాజ్యసభ పదవి ఇచ్చారని విమర్శించారు. కానీ, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, తదితర అమరవీరుల కుటుంబాలకు పదవులిచ్చారా? వారిని కనీసం ప్రగతిభవన్‌కు పిలిపించి మాట్లాడారా? అని ప్రశ్నించారు. రాష్ట్రం వచ్చిన వెంటనే కేటీఆర్, కవిత, హరీశ్‌రావుపై ఉన్న కేసులన్నీ ఎత్తేసిన సర్కారు.. ఉద్యమకారులపై కేసులను ఎందుకు ఎత్తేయలేదని నిలదీశారు? తెలంగాణ కోసం డీఎస్పీ పదవిని వదులుకున్న నళినికి సొంత రాష్ట్రంలో పోస్టింగ్ ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. దర్నాచౌక్‌ను ఎత్తేసి ప్రజల నిరసన తెలిపే హక్కునూ కాలరాశారని ధ్వజమెత్తారు. తాము ధర్నాచౌక్‌ను పునరుద్ధరించామని, దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కూడా ధర్నాచౌక్‌లో ఆమరణ దీక్ష చేసుకోవచ్చునన్నారు.

**రైతు చనిపోతేనే రైతుబీమా ఇస్తున్నారు..**

రాష్ట్రంలోని రైతులకు వరికి కనీస మద్దతు ధర రూ.1960 ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వరి వేస్తే ఉరే అని రైతులను అవమానించిన కేసీఆర్.. తాను మాత్రం ఫాంహౌసలోని 150 ఎకరాల్లో వరి పండించి క్వింటాలుకు రూ.4250 ధర పొందారన్నారు. " రైతులకు గిట్టుబాటు కాని ధర కేసీఆర్‌కు ఎలా అయిందో చెప్పాలి.? ఈ విషయంపై విచారణకు మీరు సిద్ధమైతే నేను ఇప్పుడే విచారణకు ఆదేశిస్తా. రైతుకు అందించని ధర సొంతానికి పొందిన కేసీఆర్.. ఈరోజు ఏం మోహం పెట్టుకుని మా పార్టీని విమర్శిస్తున్నారు?" అని రేవంత్ మండిపడ్డారు. రైతు ప్రభుత్వమని గొప్పగా చెప్పుకొన్నారని, కానీ.. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ మొదటి లేదా రెండో స్థానంలో నిలుస్తూ వచ్చిందని ధ్వజమెత్తారు. రైతు ఆదాయంలో తెలంగాణ నంబర్‌వన్ అని చెప్పిన మాటలన్నీ అబద్ధాలేనని, రూ.9403తో తెలంగాణ 25వ స్థానంలో ఉందని కేంద్రప్రభుత్వం పార్లమెంటులో అధికారికంగా ప్రకటించిందని చెప్పారు. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం గత పదేళ్లలో తెలంగాణలో 8వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. రైతుల పంటలకు మద్దతు ధర, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోతే పంటల బీమా ఇవ్వకుండా.. రైతు చనిపోతేనే రూ.5 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం చెప్పడం అత్యంత సిగ్గుచేటని రేవంత్ వ్యాఖ్యానించారు. రైతులకు ప్రభుత్వ మద్దతు లేకపోవడం వల్లే రైతుబంధు అమలు చేసిన 2018 ఆగస్టు నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు 1,21,965 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. చనిపోయిన తర్వాత కాకుండా.. ముందే రైతులను ఆదుకుంటే అన్నదాతల ప్రాణాలు కాపాడే అవకాశం ఉండేదన్నారు. ఇక విద్యుత్తు తలసరి వినియోగంలోనూ గత ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలేనని, తెలంగాణ పదో స్థానంలో ఉందని రేవంత్ పేర్కొన్నారు. స్కూల్ అచీవ్‌మెంట్ సర్వేలోనూ దేశంలో అట్టడుగున 31వ స్థానంలో ఉందన్నారు.

**మిడ్ మానేరు పరిహారం సంతోష్‌కేనా..?**

మిడ్ మానేరుపై అక్కడి రైతులు ఇంకా ఉద్యమిస్తూనే ఉన్నారని, అక్కడికి వెళ్లి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్.. దానిని ఎందుకు అమలు చేయలేదని సీఎం రేవంత్ ప్రశ్నించారు. అక్కడ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోషకుమార్‌కు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 250 గజాల స్థలం ఇచ్చారని, ఆయన సోదరికీ స్థలం కేటాయించారని తెలిపారు. ఏళ్ల తరబడి ఉద్యమాలు చేస్తున్న రైతులకు పరిహారం ఇవ్వకుండా తన కుటుంబ సభ్యులకు ఇవ్వడమే రైతు సంక్షేమ ప్రభుత్వమా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాలకు నీరందించామని చెబుతున్న గొప్పలన్నీ అబద్ధాలేనని తేలిపోయిందన్నారు. "ప్రాజెక్టుల ద్వారా నీరందిస్తే.. 2014లో 19 లక్షలున్న వ్యవసాయ పంపుసెట్లు ఇప్పుడు 29 లక్షలకు ఎలా పెరిగాయి.? భూగర్భ జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది. ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ఎందుకు పూర్తికాలేదు.?" అని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# మేడిగడ్డపై సిటింగ్ జడ్జితో విచారణ

- మొదటి పేజి తరువాయి

కాంట్రాక్టర్లు, దళారులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తామన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ లాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. దశాబ్దాలు గడిచినా అవి నిటారుగా నిలబడి ఉన్నాయి. లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాయి. కానీ, గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇసుక మీద బ్యారేజీలు కట్టారు. ఇసుక పోగానే.. బ్యారేజీ కుంగిపోయింది. ప్రపంచంలో ఎక్కడా ఇసుక మీద బ్యారేజీలు కట్టిన దాఖలాలు లేవు" అని సీఎం వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకెళ్తామని, చట్టసభల సభ్యులకు ఉన్న అపోహలు, అనుమానాలు తొలగించుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. శనివారం.. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. నిజాం షుగర్స్‌తోపాటు ప్రభుత్వరంగ చక్కెర కర్మాగారాలను పునఃప్రారంభించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రులతో ఓ కమిటీని, అధికారులతో ఓ కమిటీని నియమించి, ఆ కమిటీల నివేదికలు రాగానే ఫ్యాక్టరీలను తెరిచే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. పంటల బీమా(క్రాప్ ఇన్సూరెన్స్) పథకాన్ని అమలు చేస్తామని, ప్రకృతి విపత్తుల ద్వారా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, పెట్టుబడి రాయితీ అందిస్తామని వివరించారు. వ్యవసాయం దండగలా మారిందని, పండుగలా మారుస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం.. గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో రైతులకు చేసిందేమీలేదని అన్నారు. రైతుబీమా లెక్కల ప్రకారం 1,21,965 మంది రైతులు మృతి చెందారని, ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం... రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రెండోస్థానంలో ఉందని వెల్లడించారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే రైతుల ఆత్మహత్యలు జరిగేవికావని అన్నారు. అత్యధికంగా మేఘాలయలో రైతుల తలసరి ఆదాయం అత్యధికంగా రూ.29,348 ఉంటే తెలంగాణ లో రైతుల ఆదాయం రూ.9,403 మాత్రమే ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉచిత ఎరువుల హామీని కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని సీఎం రేవంత్ అన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని, మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి స్పెషల్ కారిడార్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

శాసనమండలిని కూడా శాసనసభ పక్కన ఉన్న హాల్‌కు తరలిస్తే.. ఉభయసభలు ఒకే చోట ఉంటాయని, పార్లమెంటు తరహాలో మధ్యలో సెంట్రల్ హాల్ ఉంటుందని, ముఖ్యమంత్రి, మంత్రులు శాసనమండలికి తరచుగా వచ్చే అవకాశం కూడా ఉంటుందని రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. మండలి చైర్మన్ సహా సభ్యులంతా ఆమోదం తెలపటంతో... పెద్దల సభను తరలించే ప్రక్రియను మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు కుదలైపోయాయని రేవంత్ అన్నారు. టీఎస్‌పీఎస్‌సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందన్నారు. త్వరలో మెగా డీఎస్సీ వేస్తామని, రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్నారు.

**కేసీఆర్ మండలిలో సభ్యుడు కాదు**

శాసనమండలిలో సీఎం రేవంత్ మాట్లాడుతున్న సందర్భంలో ఆసక్తికర చర్చ జరిగింది. గత ప్రభుత్వ వైఫల్యాలపై సీఎం రేవంత్ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం... ఈ ప్రభుత్వం అని పలుమార్లు అన్నారు. పక్కన ఉన్న మంత్రులు గత ప్రభుత్వం అనాలని సీఎంకు సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు కూడా రన్నింగ్ కామెంట్రీ చేస్తుండగా... వాళ్లను వీళ్లను కూడా నేరుగా కేసీఆర్‌నే అంటా! అని రేవంత్‌రెడ్డి అన్నారు. సభలో లేని వారి పేరు తీసుకోకూడదని అనటంతో... అయితే కేసీఆర్ మండలిలో సభ్యుడు కాదు కదా? ఇకమీదట కేసీఆర్ పేరు ఎత్తకూడదు. ఆ పేరును సభలో నిషేధించాలి! అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**మండలితో ప్రత్యేక అనుబంధం**

చట్టసభల్లో ప్రవేశం శాసన మండలి నుంచే మొదలైందని... చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్‌లతోపాటు పలువురు మేధావుల నుంచి ఎన్నో విషయలు నేర్చుకున్నానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా మొదలైన రాజకీయ ప్రస్థానం... నేడు ముఖ్యమంత్రిగా ఇదే సభలో నిలబడి మాట్లాడే స్థాయికి చేరుకున్నానని అన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ డిసెంబర్ 20కి వాయిదా

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర శాసనసభ ఆమెదం తెలిపింది. అనంతరం శాసనసభ సమావేశాలను తిరిగి బుధవారం పున: ప్రారంబించనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 16వ తేదీ శనివారం రాష్ట్ర అసెంబ్లీలో అధికారపక్షం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం జరిగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన తప్పులను ఎత్తిచూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రతిపక్షం కూడా అధికార పక్షానికి ధీటుగా సమాదానమిచ్చింది.

# వచ్చే వేసవిలో తాగునీరందని పరిస్థితి ఉండొద్దు

**హైదరాబాద్** :తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో ఐఏఎస్ స్మిత సబర్వాల్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మిషన్ భగీరథ కార్యకలాపాలపై మంత్రి సీతక్క శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి సమీక్షకు వచ్చిన సీతక్కకు ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ.. తనను స్వాగతించిన ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. తనను ప్రత్యేకంగా చూడాల్సిన అవసరంలేదని, మీలో ఒకరిగానే భావించాలని చెప్పారు. మనందరి ముందు పెద్ద టాస్క్ ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు తాగు నీరు అందించే విషయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వచ్చే వేసవిలో గ్రామాలకు తాగు నీరందని పరిస్థితి ఉండొద్దని చెప్పారు.

ఈ మీటింగ్ కు మిషన్ భగీరథ సెక్రటరీ హోదాలో ఐఏఎస్ స్మిత సబర్వాల్ హాజరయ్యారు. మీటింగ్ తర్వాత మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

మిషన్ భగీరథ కార్యకలాపాల గురించి మంత్రి సీతక్కకు వివరించారు. కొన్ని ఫైళ్ళపై సీతక్కతో సంతకాలు తీసుకున్నారు. మంత్రిగా సీతక్క ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావడం, తాజాగా సీతక్కతో ప్రత్యేకంగా భేటీ కావడంతో స్మిత సబర్వాల్ పోస్టింగ్ కన్ఫర్మ్ అయిందా అని చర్చ జరుగుతోంది. అయితే, ఈ ప్రచారానికి చెక్ పెట్టేలా స్మిత సబర్వాల్ ఓ ట్వీట్ చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు అధికారిగా మంత్రి సీతక్క బృందంలో భాగం కావడం సంతోషంగా ఉందని అందులో పేర్కొన్నారు. శాఖా పరమైన కార్యక్రమం కావడంతో మంత్రిని కలిశానని ట్వీట్ లో స్పష్టం చేశారు.

# ఫేక్ వార్తలపై కేసుల్లో హైదరాబాదే టాప్

- మొదటి పేజి తరువాయి

నమోదయ్యాయి. అత్తింటి వేధింపులు..గృహ హింస చట్టం కింద నమోదైన కేసుల్లో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. దేశంలోని 19 మెట్రో నగరాల్లో గత ఏడాది 15,913 గృహహింస కేసులు నమోదయ్యాయి. ఇందులో 4,876 కేసులతో ఢిల్లీ తొలి స్థానంలో ఉంది. తర్వాత హైదరాబాద్‌లో అత్యధికంగా 1577 కేసులు నమోదయ్యాయి.

# క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- మొదటి పేజి తరువాయి

ఆయన సెలెబ్రేషన్ కమిటీ, అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న మొట్టమొదటి పండుగ క్రిస్మస్ అని, దీనిని ఘనంగా నిర్వహించాలని సూచించారు. సంపదను ప్రజలకు పంచడంలో భాగంగా పేద కుటుంబాలకు క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేస్తామని, విందును ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈనెల 22న ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్నందున... అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 200 ప్రాంతాల్లో 500 మందికి, 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వెయ్యి మందికి చొప్పున గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేయడంతోపాటు విందును ఏర్పాటు చేయాలని భట్టి సూచించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్, ఎంసీహెచ్ఆర్డీ అడిషనల్ డైరెక్టర్ బి.ఎం.ఎక్కా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ కాంతి వెస్లీ, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, సైబరాబాద్ సీపీ మహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాభవన్‌లో విందుకు సీఎం, జైరాం రమేష్ హాజరు**

ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం విందు ఇచ్చారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు జైరాం రమేషలు హాజరయ్యారు. అలాగే శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు విందుకు వచ్చారు.

# కేసీఆర్ కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలి

- మొదటి పేజి తరువాయి

సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందన్నారు. పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంవోలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ, కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్‌పోర్టులను సైతం సీజ్ చేయాలని కోరారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రుల అవినీతిని బయట పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణను సర్వనాశనం చేశారని విమర్శించారు.

**రుణమాఫీ ఊసేది..?: లక్ష్మణ్**

హైదరాబాద్: శాసన సభలో గవర్నర్ తమిళిసై ప్రసంగంలో రుణ మాఫీ, రైతు బంధు ఊసే లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా స్పష్టత లేకుండా గవర్నర్ ప్రసంగం రూపొందించారని విమర్శించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు, ఆర్టీసీపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ చేపట్టిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు నిధులు ఎలా తెస్తారో స్పష్టత ఇవ్వలేదని అన్నారు.

## మేడి పోషయ్య కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్ధిక సహాయం అందజేత



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :నిరుపేదలకు అండగా:కేహెచ్ఆర్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి
ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబామైన సిపిఐ పార్టీ నాయకులు మేడి పోషయ్య అనారోగ్యంతో మృతి చెందరూ.ఈ విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి యూత్ మండల నాయకులు దండు నవీన్ అర్జున్ నర్సయ్య నగేష్ రవి మల్లేష్ నరేష్ నవీన్ జానీ నవీన్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఈ పి ఆపరేటర్స్ సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ అమలు చేయించాలి.

- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులకు వినతి పత్రం అందజేసిన మణుగూరు ఏరియా ఆపరేటర్స్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ కు సంబంధించి కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో గత రెండేళ్ల క్రితం హైదరాబాదులో సింగరేణి యాజమాన్యంతో కార్మిక సంఘాలు చేసుకున్న అగ్రిమెంట్ అమలు చేయించాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో శనివారం నాడు సింగరేణి గుర్తింపు ఎన్నికల ప్రచారం నిమిత్తం ఓసి-2 పిట్ మీటింగ్ లో పాల్గొన్న సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యకి ఆపరేటర్లు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మేకల ఈశ్వర్ మాట్లాడుతూ ఈ పి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ కు సంబంధించి అగ్రిమెంట్ అయి రెండేళ్లు గడుస్తున్నా ఒప్పందం అమలు కాకపోవటంతో సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అనేక మంది అనారోగ్యానికి గురైన ఆపరేటర్లు జనరల్ మజ్దూర్లుగా డి ప్రమోట్ అయ్యారని అగ్రిమెంట్ అమలు అయి ఉంటే ఈపీ ఆపరేటర్ల డెసిగ్నేషన్ కొనసాగుతూనే డాక్టర్ల సూచన మేరకు సూటబుల్ జాబ్ ఇచ్చే అవకాశం ఉండేదని అగ్రిమెంట్లో సంతకాలు పెట్టిన టీబీజీకేఎస్ తో పాటు అన్ని జాతీయ కార్మిక సంఘాల నాయకులను కలిసి సమస్యను విన్నవించు కుంటున్నామని ఇప్పటికైనా కార్మిక సంఘాలు స్పందించి ఆపరేటర్లకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు బి .అయోధ్య, రామనర్సయ్య, కోడి శ్రీనివాస్, దౌలత్ అలీ, పాపారావు, యోహాను, నూనావత రమేష్, రామదాసు, ఆపరేటర్లు,జానకి ప్రసాద్, సంజయ్, శనిగరపు కుమారస్వామి, ఎండి యూనస్,ఎండి అహ్మద్,సుదర్శన్, బుచ్చిరెడ్డి, ఎం సురేష్ ,యం శ్రీనివాస్,యాకయ్య,ఎండీ హుస్సేన్ ఖాన్,పోదెం శ్రీనివాస్,రాజేంద్ర ప్రసాద్, సిహెచ్ శ్రీనివాస్, పూజారి అర్జునరావు, మహి వీకెంధర్, రవిశంకర్,ఎం నాగరాజు,అజీమియా,ఇసాక్, సతీష్, యం నాగరాజు, దేవేందర్,నిర్మల్, రాధా కృష్ణ,దరిసా రమేష్, దొరయ్ రాజ్,పెరుమాళ్ ,భూక్యా రామకృష్ణ ,ఖుద్బుద్దిన్, గొల్ల రవి,సాయిబాబు, తాజుద్దీన్, ప్రతాపరెడ్డి, నరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి ముఖ్యం కాదు ప్రజలే ముఖ్యం.

- నియోజవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



సీకే న్యూస్ ప్రతినిధి మునీర్.శనివారం సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసినారు. ఈ పర్యటనలో నియోజకవర్గంలో ఉన్న ప్రజలను కలుసుకొని వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండండి మీ అండగా నేను ఉంటానని హామీ ఇచ్చి అధికారంలో లేకపోయినా మీ యొక్క సమస్యపై నేను పోరాటం చేస్తానని నాకు అధికారం అనేది ముఖ్యం కాదు ప్రజలే ముఖ్యమని అన్నారు.
ఈ పర్యటన భాగంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజలు, కార్యకర్తల సమస్యలను గురించి చర్చించి తదనంతరం పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల గ్రామానికి చెందిన అవులూరి శివరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలవగా వారిని సండ్ర వెంకటవీరయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నరు . అదే గ్రామం కు చెందిన సింహాద్రి సత్యనారాయణ ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మరణించగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినరు.
వీరితోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్నాటి భద్రరెడ్డి, ఆవిటి మారేశ్వరరావు, నాగళ్ళ నరసింహారావు, బండారుపల్లి నాగేశ్వరావు, తరిమల్ల సూర్య ప్రకాష్ రావు, వేమిరెడ్డి రామకృష్ణారెడ్డి, నారుమళ్ళ లక్ష్మీ బాబు, వేల్పుల వెంకట్, కోట సుందరం, దుర్గం నాగేశ్వరావు తదితరులున్నారు.

# సింగరేణి వారు భూసేకరణ మార్పులు చేర్పులు

సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.శనివారం నాడు సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం, కిష్టారం రెవిన్యూ పరిధిలోగల 36 ఎకరాల రొండు పావు గుంటల భూమిని సింగరేణి వారు భూసేకరణ నిమిత్తం నోటిఫికేషన్ ద్వార లోగడ సేకరించారు ఇట్టి భూసేకరణ లో భాగంగా ప్రాధమిక నోటిఫికేషన్ ను కలెక్టర్ జారీచేసారు ఇట్టి ప్రధమిక నోటిఫికేషన్ తరువాత తదుపరి చర్యగా భూసేకరణ చట్టాన్ని అనుసరించి గ్రామ సభ నిర్వహించారు. ఎవరికైతే సర్వే నెంబర్ లో గాని, విస్తీర్ణంలో గాని, పేరు విషయం లో గాని అభ్యంతరం తెలుపగలరని ఆర్ డి ఓ కల్లూరు కోరడమైనది మరియు సంబందిత హక్కు దార్లు కొన్ని అభ్యంతరలను అర్ డి ఓ దృష్టికి తీసుకొనిరాగా వాటి రికార్డులని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరిగినది.
ఇట్టి గ్రమ సభ లో అర్ డి ఓ అశోక్ చక్రవర్తి , కిష్టారం ఓ సి ప్రజెక్ట్ ఆఫీసర్ ఎమ్ వి నరసింహారావు , కిష్టారం సర్పంచ్ రేణుక ఈశ్వర్ ,సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ కొత్తగూడెం ఏరియా శ్రీ తౌరియ గారు, అర్ డి ఓ కార్యాలయ సిబంది ,



కిష్టారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జూపల్లి అరుణ్

**కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జూపల్లి అరుణ్**

సీ కే న్యూస్ ప్రతినిధి / కొల్లాపూర్ :
కొల్లాపూర్ మున్సిపాలిటీ 11వార్డుకు చెందిన జూపల్లి అనుచరుడు బిజ్జ రమేష్ ఆహ్వానం మేరకు వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మరియు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యటక, సాంస్కృతిక మరియు పుర వస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ . ఈ వివాహ వేడుకల్లో కొల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అనుచరులు జూపల్లి



యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# TMRPS ఆధ్వర్యంలో డిసెంబర్ 20న చలో ఢిల్లీ

**షాద్ నగర్ పట్టణంలో ఎంపిడిఓ ఆవరణలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద చలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.**




శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 16 ( సి కె న్యూస్ )
ఈ సందర్భంగా %వీ=రాా% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిర్సనోళ్ళ బాల్ రాజ్ మదిగ మాట్లాడుతూ 30, సంవత్సరాలు కావస్తున్నా మదిగ మదిగ ఉప కులాల న్యాయమైన డిమాండ్ %ాజ% వర్గీకరణ
దశాబ్దాలు,దశాబ్దాలు దాటుతున్న మాదిగ మదిగ ఉపకులాల వర్గానికి సామాజిక న్యాయం దక్కడం లేదని ఆన్నారు
%వీ=రాా% రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సింగపాగ జంగయ్య మాట్లాడుతూ
బిజెపి ప్రభుత్వం మాదిగ మాదిగ ఉపకులాల వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలమైందని మాదిగలను మాదిగ ఉప కులాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయంగానే చూస్తుందని అందుకనే ఓట్లు వచ్చిన ప్రతిసారి మాదిగల మాదిగ ఉప కులాలను మోసం చేస్తుందని అందుకే తెలంగాణ రాష్ట్రంలో మాదిగ మాదిగ ఉపకులాల సత్తా ఏమిటో నవంబర్ 2023 ఎలక్షన్లలో బిజెపి పార్టీకి చూపించమని అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో వచ్చే పార్లమెంటు ఎలక్షన్లలో మాదిగ మాదిగ ఉపకులాల సత్తా ఏమిటో చూపిస్తామని కనీసం ఈ పార్లమెంటు శీతాకాల సమావేశంలో నైనా ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి చట్టబద్ధత కల్పియాలని కోరుతూ లేనిపక్షంలో మాదిగ మాదిగ ఉపకులాల సత్తా ఏమిటో బిజెపి పార్టీకి చూపిస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కర్రే కృష్ణ మాదిగ జిల్లా నాయకులు శ్యామ్ మాదిగ భీమ్ రాజ్ మదిగ రాజు మాదిగ రవి మాదిగ శ్రీను మాదిగ తదితరులు పాల్గొని కరపత్రాలు విడుదల చేయడం

## పొంగులేటి సోదరుని కుమారుడి నిశ్చితార్థ వేడుకలు.



పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 16,తెలంగాణ రవాణా, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడి నిశ్చితార్థం హైదరాబాద్ లోని రాజ పుష్ప హౌస్ లో అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, ప్రచార కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధు యాష్కి గౌడ్, విప్ బీర్ల ఐలయ్య, తదితర ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసారు.



## మాగోడు వినే వారే లేరు .

- అనేక సమస్యలతో ప్రైవేట్ అధ్యాపకులు.
- ఎమ్మెల్యే మట్ట రాఘమయి కి వినతిపత్రం అందజేత.




సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు పనిచేస్తున్న తమను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు దూదిపాల ప్రభు కుమార్ చౌదరి ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి వినతి పత్రం అందజేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కేజీ నుంచి పీజీ వరకు ప్రతి ఉపాధ్యాయునికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి 10 లక్షల వరకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యము కల్పించాలని డిమాండ్ చేశారు. మా గోడు వినే వారే లేక అనేక సమస్యలతో సతమతమై పోతున్నామని వాపోతు కనీస వేతనాన్ని అమలు చేయాలని, పి.ఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, అధ్యాపకుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో 50 శాతం ఫీజు రాయితీని కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏడు లక్షల 50వేలకు పైగా ఉన్న ప్రైవేటు అధ్యాపకుల కొరకు ఆపత్కాల పరిస్థితుల సంక్షేమ నిధి 500 కోట్లతో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తు సమస్యలను పరిష్కరించి అధ్యాపకులను ఆదుకోవాలని కోరారు.

## రాఘవుని సేవలో శ్రీనారసింహుడు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 16,
భద్రాచలం ముక్కోటి ఏకాదశి సందర్భంగా జరుగుతున్న అధ్యయనోత్సవాలలో భాగంగా దశావతారాలు అలంకరణలో రామచంద్ర మూర్తిని అలంకరణ చేసి ఉత్సవాల జరపడం ఆనవాయితీ. అందులో భాగంగానే శనివారం 4వ రోజున నృసింహ అవతారం సందర్భంగా శ్రీ అహోబిల మఠం ప్రధాన అర్చకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో 108 మందితో కోలాట,డప్పు నృత్యాలతో స్వామివారికి లాంచనాలను అందజేశారు . ఈ సందర్భంగా కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ గత కొంతకాలంగా వైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్సవాలలో భాగంగా రాములోరికి దశావతార అలంకరణ రోజుకో అవతారంగా రామచంద్ర మూర్తిని అలంకరణ చేస్తారని రోజుకో అవతారంతో భక్తులకు దర్శనం ఇస్తున్న రామచంద్ర మూర్తి నేడు 4వ రోజు నృసింహ అవతారం లో రామచంద్ర మూర్తి భక్తులకు కనువిందు చేస్తున్నాడని ఈ నృసింహ అవతారం రోజున లాంచనాలను అందజేయడం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో అహోబిల మఠం ప్రధాన అర్చకులు డా.కృష్ణ చైతన్య స్వామి, వైధిక బృందం, నృసింహ భక్త కుటుంబ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డిని సన్మానించిన మేక గూడా సర్పంచ్, మలిదశ ఉద్యమ నాయకుడు పాండురంగారెడ్డి



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 26:(సి కే న్యూస్ )షాద్ నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించిన మామిడి శ్యాంసుందర్ రెడ్డిని కలిసి సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు మేకగూడ సర్పంచ్ పాండురంగరెడ్డి, దిలీప్ కుమార్, బీరప్ప, గౌరీశంకర్ తదితరులు. కాంగ్రెస్ గెలుపులో కీలకపాత్ర పోషించిన శ్యాంసుందర్ రెడ్డిని సన్మానించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు..

## ప్రజాక్షత్రం లో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

- ఫరూఖ్ నగర్ మండలంలో పర్యటించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 16:(సి కే న్యూస్ )
ఫరూఖ్ నగర్ మండలంలోని
రంగంపల్లి, మొగిలి గిద్ద, ఎల్లంపల్లి,కందివనం, దేవునిల్లి, చించొడ్, అయ్యావారిపల్లి, బీమారం, కంసాన్ పల్లి, విట్యాల, రామేశ్వరం, రాయికల్, అన్నారం గ్రామాల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పర్యటించారు. ఎక్కడ ఎక్కడ లోపం జరిగిందో కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు
కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపారు. విష్ణువర్ధన్ రెడ్డి,మాట్లాడుతూ
గెలుపోటములు సహజం ఎవ్వరు కూడ అధైర్య పడొద్దని అన్నారు. రాబోయే భవిష్యత్తు ప్రణాళిక, స్థానిక సంస్థల ఎన్నికల గురించి కార్యకర్తలతో చర్చించడం జరిగింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఇప్పటికి ఎప్పటికి ప్రజాక్షత్రం లో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల్లో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ఇస్నాతి శ్రీనివాస్, పసుల నర్సింహా యాదవ్, చేగు సుధాకర్, అనిల్, భీమయ్య, శ్రీనివాస్ గౌడ్, రాజు, నర్సిములు, గణేష్,, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి డిప్యూటీ సీఎం భట్టి

- ఎల్బీ స్టేడియంలో నిర్వహించే విందుకు సీఎం హాజరు
- నియోజకవర్గానికి వెయ్యి మందికి చొప్పున గిఫ్ట్ ప్యాక్ ల పంపిణీ
- జిహెచ్ఎంసి పరిధిలో 200 ప్రాంతాల్లో 500 మందికి క్రిస్మస్ బహుమతుల పంపిణీ
- క్రిస్మస్ సెలబ్రేషన్స్ పై కమిటీ సభ్యులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష



సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి ప్రజాభవన్ కార్యాలయంలో
క్రిస్మస్ వేడుకల నిర్వహణపై సెలబ్రేషన్ కమిటీ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న మొట్ట మొదటి పండుగ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగాలన్నారు. ప్రజల సంపద ప్రజలకు పంచడంలో భాగంగా పేద కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా గిఫ్ట్ ప్యాక్ ల పంపిణీ, విందును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఈనెల 22న ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.
క్రిస్మస్ ను పేదలు కూడా సంతోషంగా జరుపుకోవాలనే ఆలోచనతో పేదలకు ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్ లు (దుస్తులు) పంపిణీ చేస్తున్నదని ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు దశ దిశ నిర్దేశం చేశారు. జిహెచ్ఎంసి పరిధిలోని 200 ప్రాంతాల్లో 500 మందికి, 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వెయ్యి మందికి చొప్పున గిఫ్ట్ ప్యాక్ లను పంపిణీ చేయడంతో పాటు విందు ఏర్పాటు చేయాలని సూచించారు.
క్రిస్మస్ వేడుకలు నిర్వహణ యాక్షన్ ప్లాన్ గురించి మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్
ఒమెర్ జలీల్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. పేద క్రైస్తవులకు పంపించేసి గిఫ్ట్ ప్యాక్ దుస్తుల నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్ఆర్ డి అడిషనల్ డైరెక్టర్ బి.ఎం ఎక్కా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎం.డి కాంతి వెస్లీ, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్ సీపీ మహంతి, రాచకొండ సిపీ సుధీర్ బాబు తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు

# శాసనసభలో కూనంనేని ప్రసంగం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 16, కొత్త ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే, ఇంకా ఏమీ అమలుకాక ముందే ప్రజలలో ఆనంద భావన కనిపిస్తోందని, వారు పంజరం నుండి బయట పడినట్టుగా భావిస్తున్నారని సిపిఐ ఎంఎల్ ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. బంగారం, హంసతూలికల పాన్పులను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలు మాత్రం స్వేచ్ఛనే కోరుకుంటారన్నారు. శాసనసభ సమావేశాలు ఆరోగ్యవంతమైన, నిర్మాణ పద్ధతిలో జరగాలని,ఎంతో పవిత్రమైన సభలో మార్షల్స్ అవసరాలు లేకుండా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తలసరి ఆదాయంతో పాటు అనేక ర్యాంకింగ్ నంబర్ వన్ ఉన్న సౌభాగ్య తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఎందుకు వేతనాలు ఇవ్వలేక పోయారని బిఆర్ నిలదీశారు. బిఆర్ కొన్ని మంచి పనులు చేసినప్పటికీ కొన్ని తప్పుల వల్లనే అధికారాన్ని కోల్పోయిందని, అటువంటి తప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయకూడదని సూచించారు.

గవర్నర్ ప్రసంగం ధన్యవాద తీర్మానంపైన శాసనసభలో శనివారం జరిగిన చర్చలో కూనంనేని సాంబశివ రావు పాలొన్ని ప్రసంగించారు. స్వేచ్ఛగా వాయువులు పీల్చేలా స్వేచ్ఛ తెలంగాణ కావాలని, మాట్లాడే స్వేచ్ఛను కల్పించాలన్నారు. ప్రజలతో మాట్లడకుండా మనకు మనం స్వీయ నియంత్రణ పెట్టుకుని, మనం ఎక్కడో కూర్చొని, ప్రజలు ఒక చోట ఉన్నారని,అటువంటి పాలనలో మార్పు వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన పది రోజుల శాసనసభ సమావేశాలు క్వాలిటీ చర్చ కాదని, బడ్జెట్, బడ్జెట్ పద్దులపైన ఒకే రోజులో చర్చను పూర్తి చేశారని, గత ప్రభుత్వ తరహా కాకుండా నిబంధనల ప్రకారం, పాత సాంప్రదాయాలను కొనసాగిస్తూ సమావేశాలను నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూచించారు.ప్రభుత్వానికి విల్ పవర్, ప్లానింగ్, చిత్తశుద్ధి ఉంటే హామీల అమలు సాధ్యమేనని కూనంనేని అన్నారు. గత వైఎస్ ఇచ్చిన అనేక వాగ్ధానాలు చేశారని, అప్పుడు కూడా ఇలాగే అన్నారని, ఆయన చివరకు అనుకున్న లక్షాలను చేరుకున్నారని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను పరిరక్షించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆశ, అంగన్ హమాలీలు, ఆటోడ్రైవర్ల , సమస్యలను పరిష్కరించాలని, నిరుద్యోగ నోటిఫికేషన్ నేపథ్యంలో కొత్తగా అర్హులైన వారికి కూడా అవకాశం కల్పించాలని కోరారు. హమాలీలు, అసంఘీత రంగాలకు చెందిన కార్మికలుకు కూడా పెన్షన్ ఇచ్చే పద్ధతిని ఇచ్చేందుకు ఆలోచించాలన్నారు.
నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పెన్షన్, కొత్త రేషన్ కార్డులను ప్రారంభించాలని, కౌలు రైతులను పరిగణలోకి తీసుకుని రైతు స్కీములను అమలు చేయాలని,ప్రతి జిల్లాలో ఐటి హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. సీతరామ ప్రాజెక్ట్ 18 సంవత్సరాలు అయినా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదని, ఇప్పటి వరకు ఆగిన ప్రాజెక్ట్ దశలవారిగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

**నాడు క్వాలిటీ చర్చ జరగలే**

గత ప్రభుత్వ హయాంలో శాసనస సమావేశాలు తక్కువ రోజులే నడిచాయని కూనంనేని సాంబశివరావు వివరించారు. 2019 సంవత్సరంలో 19 రోజులు, 2020లో 17 రోజులు, 2021లో 16రోజులు, 2022లో 10 రోజులు, 2023లో 11 రోజులు మాత్రమే శాసనసభ సమావేశాలు జరిగాయని వివరించారు. అందుకే మాజీ మంత్రి బిఆర్ సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి జోక్యం చేసుకుంటూ ఎన్నిక రోజులు కాదని, ఎక్కువ గంటలు సమావేశాలు జరిగాయని, క్వాలిటీ చర్చ జరిగిందని, ఒక్కో రోజు 12 నుండి 13 గంటల పాటు వర్కింగ్ హవర్స్ సమావేశాలు జరిగాయని వివరించారు. అందుకు కూనంనేని ప్రతిస్పందిస్తూ తక్కువ రోజులు జరిగిన సమావేశాలు క్వాలిటీ సమావేశాలు కావన్నారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని గత ప్రభుత్వం హయాంలో ఎన్ని రోజులు సమావేశాలు జరిగాయని మాత్రమే కూనంనేని చెబుతున్నారన్నారు.

**నాది సెంటర్ బెంచ్..కమ్యూనిస్టు పార్టీ**

కాంగ్రెస్ మద్దతుతో గెలిచినప్పటికీ తానది సెంటర్ బెంచ్ (అధికార, ప్రతిపక్షం మధ్య ) అని , ఇబ్బందులు వచ్చినప్పుడు ప్రభుత్వానికి చెబతానని కూనంనేని సాంబశివరావు అన్నారు. 'మీరు 65 మంది మేము 54 మంది అని' కెటిఆర్ చెప్పారని, తనను అటు వైపు(కాంగ్రెస్) వేశారని, అంటే బిజెపి,ఎంఐఎం,బిఆర్ ఒక్కటే అనే భావన కలిగేలా కెటిఆర్ చెప్పారని వివరించారు. సభ్యలందరూ కలిసి నిర్మాణ పథంలో ఉండాలన్నారు.

**రూ. లక్ష కోట్ల నిధులలో కేవలం రూ. 15 వేల కోట్లే ఖర్చు**

ప్రాజెక్ట్ ఖర్చు పెడుతున్న నిధులలో కిందికి వెళ్లే ది పావలా మాత్రమేనని నాటి రాజీవ్ గాంధీ చెప్పారని, ప్రస్తుతం ఆ పావల కూడా అందడం లేదని కూనంనేని సాంబశివరావు అన్నారు. రూ. ఒక లక్ష కోట్ల రూపాయాల లో కేవలం రూ.15 వేలకోట్లు మాత్రమే ప్రాజెక్ట్ ఖర్చు అవుతుందని, మిగిలిని నిదులు ఏ రూపంలో వెళ్తుందో తెలియడం లేదన్నారు. ఇటు వంటివి నియంత్రించ గలిగితే డబ్బులు పెద్ద సమస్య కాదని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి చాలా రావాల్సి నిధులు ఉన్నాయని, సుమారు రూ.70వేల కోట్ల వరకు కేంద్ర బకాయిలు ఉన్నాయని తెలిపారు. అధికారంలోనికి వచ్చిన 24గంటల్లోనే ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి ఆరు గ్యారంటీల దస్త్రాంపై సంతకం చేసినట్టు ఉన్నారని, కానీ ఈలోపే శాసనసభ సమావేశాలు వచ్చి ఉంటాయన్నారు. గత ప్రభుత్వంలోని మంచిని కొనసాగిస్తూ వారి తప్పులను అర్థంచేసుకుని , సరిచేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదీ చేయలేదనేది సరైంది కాదని, ఏదో కొంత చేసిందని, వాటి ఆధారంగా ఆ తర్వాత వచ్చే ప్రభుత్వాలు వాటిని ముందుకు తీసుకెళ్లాయని తెలిపారు. నాటి పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు ప్రభుత్వం, ఎన్ చంద్రబాబు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎక్కువ కాలం కొనసాగలేదని, ఓటమిని ఒక స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని బిఆర్ సభ్యులకు కూనంనేని హితువుపలికారు.

**0.9 శాతం ఓట్ల తేడా ఉన్నా...ప్రతిపక్షంలోనే ఉన్నాం.**

2011 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన ఎల్ కూటమికి కేవలం 0.9 శాతం ఓట్ల తేడాతే నాలుగు ఎంఎల్ సీట్లు మాత్రమే తక్కువ ఉన్నప్పటికీ తాము ప్రతిపక్షంలోనే కూర్చున్నామని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. అధికార, ప్రతిపక్షానికి కేవలం కేవలం 0.9 శాతం ఓట్లతేడా ఉన్నప్పటికీ తాము అధికార పక్షానికి పూర్తి మద్దతునిచ్చామని ఐదేళ్ల పాటు ప్రభుత్వం కొనసాగేలా పూర్తి మద్దతునిచ్చామని సభలో వివరించారు. రాజకీయ క్రీడలో గెలుపోటములు సహజమని, అంతమాత్రాన కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని ఎన్ని రోజులు ఉంటుందోనని చెప్పడం మంచిది కాదన్నారు. బిఆర్ ఎందుకు విఫలమైందో తప్పులను సవరించుకోవాలని, ఆత్మవిమర్శ చేసుకోవాలని హితువుపలికారు.

**ఎంఎల్ ఎ లను కొనుగోలు చేస్తారా? బేరసారాలు మొదలు పెడుతారా?**

'మీరు' ఇంకేతంతకాలం ఉంటారో చూస్తాం.. ఈ ప్రభుత్వం ఒక సంవత్సం కూడా ఉండదనే' భాష మంచిది కాదని, ఇది తప్పు అని బిఆర్ సభ్యులకు కూనంనేని సాంబశివ రావు హితువు పలికారు. ఒక సంవత్సరం కూడా ప్రభుత్వం ఉండబోదంటే , ఇక ఎంఎల్ ఎలను కొనుగోలు చేస్తారా?,బేరసారాలు మొదలు పెడుతారా? అని నిలదీశారు. ఇటువంటి పదాలు వాడడమే తప్పు అని అన్నారు. ఎన్ చంద్రబాబు, కెసిఆర్ ఓడిపోయారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచి చేస్తే ఉంటారని, లేదంటే ఓడిపోతారని చెప్పారు. తెలంగాణ ప్రజల నీతి నిజాయితిని పక్కదారి పట్టించొద్దని సూచించారు. గత పదేళ్ల కాలంలో కొనుగోలు,అమ్మకాలు, విపరీత స్థాయిలో జరిగాయని, రాజకీయ నాయకులను ఎంత మ ంది కొనుగోలు చేశారో, ఎంత మంది అమ్ముడుపోయారో అని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అమ్ముడుపోయిన వారిని శాసనసభకు రాకుండా ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎంపిటిసిలను కొనుగోలు చేస్తున్నారని, ఇంతపైసలు ఎక్కడి నుండి వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పౌరుషాల, పోరాట గడ్డ అని గుర్తు చేశారు.

## ప్రజాస్వామిక తెలంగాణకు పునాది పడింది

ప్రొఫెసర్ కోదండరాం.

సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.తొమ్మిదేళ్ళ క్రితం మనం పొందినదిభౌగోళిక తెలంగాణ మాత్రమే!అసలైన ప్రజాస్వామిక తెలంగాణ ఇప్పుడే సిద్ధించిందని తెలంగాణ ఉద్యమ జేఏసీ అప్పటి రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు.శనివారం దమ్మపేట మండలంలో జరిగే ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతూ మార్గమధ్యంలో సత్తుపల్లిలో కాసేపు ఆగారు.స్థానిక కళాభారతిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తొలి, మలి తరాల ఉద్యమ కారులను కలుసుకొని కాసేపు ముచ్చటించారు.ప్రగతి భవన్ ఇనుప కంచెలను కూలదోస్తున్నపుడు తెలంగాణ ప్రజలు తమచుట్టూ ఉన్న ముళ్ళకంచెలు తొలగినట్లుగా భావించారు.ప్రజాభవన్ లో వినతిపత్రాలను ఇవ్వడానికి వేలాదిమంది తరలి వచ్చి తమ బాధలను చెప్పుకుంటున్నారు.
హైదరాబాదులో ఇందిరా పార్కువద్ద ఉద్యమ స్థలాన్ని పునరుద్దరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి మన సమస్యలపై గొంతుకలను వినిపించే అవకాశం కలిగించింది. గత తొమ్మిదేళ్ళుగా మనం ఏమి కోల్పోయామో అవన్నీ ఈ ప్రభుత్వంలో పొందగలమన్న నమ్మకం కలిగింది. మనమందరం కలసి చర్చించుకొని సమస్యలను ప్రభుత్వంతో కలసి పరిష్కరించు కుందామని అన్నారు.
తెలంగాణ ఉద్యమం తొలి,మలితరం ఉద్యమకారులు ప్రొఫెసర్ కోదండరామ్ ను శాలువాలు,పూల మాలలతో సత్కరించారు.
అనంతరం సత్తుపల్లిజిల్లా ఏర్పాటు ఆవశ్యకతను పింగిలి సామ్యూల్, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను నిమ్మటూరు రామకృష్ణ, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వనమారెడ్డి చెంచురెడ్డి తదితరులు కోదండరాం కు వివరించారు.
ఈ కార్యక్రమంలో ఆనాటి తెలంగాణ రాష్ట్ర సాధన జేఏసీ చైర్మన్, కన్వీనర్ చిత్తలూరు ప్రసాద్, కూకలకుంట రవి, సభ్యులు ఆదిల్ షరీఫ్, నాగా చారి, మధుసూదన్ రాజు, ఐ. వెంకటేశ్వరావు, పిల్లి మల్లికార్జున్, శరత్, సాగర్, అమీరుద్దీన్, పిచ్చయ్య, యనమల నాగరాజు, దారా ఏసురత్నం,జొన్నలగడ్డ రాజు మలిదశ ఉద్యమకారులు బొంతు వెంకటేశ్వరావు, కంచర్ల బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకుల గాదె చెన్నకేశవరావు, గాది రెడ్డి సుబ్బారెడ్డి, రామిశెట్టి సుబ్బారావు సిపిఐ పార్టీ నాయకులు తడికమళ్ళ ఏబు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు గంట శ్రీను, అమర్లపూడి రాము, గోకినేపల్లి ప్రభాకర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజేఏసీ అధ్యక్షులు రంగరాజు, రాష్ట్ర జేఏసీ నాయకులు ధర్మార్జున్, అంబటి శ్రీనివాస్, గోపగాని శంకర్రావు , సత్తుపల్లి లాయర్స్ అసోసియేషన్ నాయకులు బోర్ర వెంకట్రావు , నల్లగట్ల విజయకుమార్, జనార్ధన చారి , సుదర్శన్ , తెలంగాణ ఉద్యమ ఫోరం నాయకులు బండి అంజిరెడ్డి, ఎల్ ఎస్ రెడ్డి, శివకృష్ణ, వెంకటేశ్వరావు, జలగం యువసేన అధ్యక్షులు ఇనపనూరి శ్రీనివాసరావు, సత్తుపల్లి, అశ్వరావుపేట నియోజకవర్గల రాష్ట్ర సాధన ఉద్యమకారులు రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## చేనేత జౌళి పరిశ్రమలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం



సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ :చేనేత జౌళీ రంగాలపై పునర్వైభవం కోసం అధికార యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలకు సకాలంలో నిధులు విడుదల చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించి తీసుకువచ్చేలా కృషి చేయాలన్నారు. చేనేత పరిశ్రమలకు భారీగా పెట్టుబడులు వచ్చేలా కృషి చేయాలని ఆదేశించారు. డిజైనింగ్, శిక్షణ, ఉత్పత్తి, మార్కెటింగ్, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోచంపల్లి గద్వాల చేనేత పరిశ్రమల కు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ టెక్స్టైల్ పార్క్ ను గ్రీన్ పార్క్ గా తీర్చిదిద్దేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎందుకు సంబంధించిన ప్రణాళికలపై వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# ఆపిల్ ఐఫోన్లు, ఐప్యాడ్ లలో భద్రతా లోపాలను గుర్తించిన కేంద్రం

- ఇటీవల శాంసంగ్ ఫోన్లలో లోపాలను గుర్తించిన సీఈఆర్టీ-ఇన్
- తాజాగా ఐఫోన్, ఐప్యాడ్, ఆపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఆపిల్ టీవీ ఓఎస్ లో లోపాలు
- ఆపిల్ యూజర్లను అప్రమత్తం చేసిన సీఈఆర్టీ-ఇన్
- వెంటనే ఓఎస్ ను లేటెస్ట్ వెర్షన్ కు అప్ డేట్ చేసుకోవాలని సూచన



కేంద్ర ప్రభుత్వ అధీనంలోని కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా (సీఈఆర్టీ-ఇన్) ఆపిల్ కంపెనీకి చెందిన ఐఫోన్లు, ఐప్యాడ్లు, ఆపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఆపిల్ టీవీ ఓఎస్, సఫారీ బ్రౌజర్ లో భద్రతా లోపాలు ఉన్నట్టు గుర్తించింది.
ఇటీవల శాంసంగ్ ఫోన్లలోనూ ఇదే తరహా సెక్యూరిటీ లోపాలను గుర్తించి వినియోగదారులను అప్రమత్తం చేసిన సీఈఆర్టీ-ఇన్... తాజాగా ఆపిల్ కంపెనీ ఉత్పత్తులపై దృష్టి సారించింది. ఆపిల్ ఉత్పత్తుల్లోని లోపాలను హ్యాకర్లు తమకు అనుకూలంగా మార్చుకుని, కీలక సమాచారాన్ని తస్కరించే అవకాశం ఉందని సీఈఆర్టీ-ఇన్ భావిస్తోంది. ఈ లోపాల కారణంగా ఆయా ఉత్పత్తుల్లోని సెక్యూరిటీ ఫీచర్లను హ్యాకర్లు అధిగమించడం సులభంగా మారుతుందని వివరించింది. ఐఫోన్ ఐఓఎస్, ఐప్యాడ్ ఓఎస్ కు సంబంధించి 17.2, 16.7.3 కంటే ముందు వెర్షన్లు... మ్యాక్ బుక్ ఓఎస్ సోనోమా 14.2, వెంటురా 13.6.3... మానిటరీ 12.7.2 కంటే ముందు వెర్షన్లు... ఆపిల్ టీవీ ఓఎస్ 17.2, ఆపిల్ వాచ్ ఓఎస్ 10.2, సఫారీ బ్రౌజర్ లో 17.2 కంటే ముందు వెర్షన్లలో భద్రతా లోపాలు ఉన్నాయని... యూజర్లు లేటెస్ట్ వెర్షన్లతో తమ ఓఎస్ లను అప్ డేట్ చేసుకోవాలని సీఈఆర్టీ-ఇన్ స్పష్టం చేసింది.

## రాష్ట్రంలో కాల్వల నిర్వహణ గాలికి వదిలేశారు: నారా లోకేశ్

వ్యవసాయ రంగం కుదేలైందని టీడీపీ జాతీయ కార్యదర్శి ఆవేదన
అధికారంలోకి రాగానే శారద కాలువ పూడిక తీయిస్తామని రైతులకు హామీ
అనకాపల్లిలో లోకేశ్ ను కలిసిన గంగాదేవి పేట రైతులు
అంగన్ వాడీలకు అండగా ఉంటామని లోకేశ్ వెల్లడి



ఆంధ్రప్రదేశ్ లో ఇరిగేషన్ కాలువల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సర్కారు వల్ల రాష్ట్రంలో వ్యవసాయరంగం కుదేలైందని విమర్శించారు. ఈమేరకు అనకాపల్లిలో తనను కలిసిన గంగాదేవి పేట రైతులతో లోకేశ్ మాట్లాడారు. రైతాంగ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంటలకు గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా.. టీడీపీ అధికారంలోకి రాగానే అన్నదాతకు అండగా నిలుస్తామని వారికి హామీ ఇచ్చారు. శారద కాలువ పూడిక తీయిస్తామని లోకేశ్ చెప్పారు. అనకాపల్లిలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో భాగంగా లోకేశ్ మునగపాకలో అంగన్ వాడీలు ఆందోళన శిభిరాన్ని సందర్శించారు. అంగన్ వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని, వారికి టీడీపీ అండగా ఉంటుందని చెప్పారు. న్యాయమైన డిమాండ్లను తీర్చాల్సిందిపోయి అంగన్ వాడీలను జగన్ బెదిరింపులకు గురిచేస్తున్నాడని విమర్శించారు. ఇది ఆయన నియంతృత్వ పోకడకు నిదర్శనమని ఆరోపించారు. అంగన్ వాడీ కేంద్రాలను వాలంటీర్లతో నడిపిస్తామన్న మంత్రుల వ్యాఖ్యలపై లోకేశ్ తీవ్రంగా మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే అంగన్ వాడీల న్యాయమైన కోరికలను తీరుస్తామని లోకేశ్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

## వీధి కుక్క దాడిలో మూడేళ్ల పాపకు తీవ్ర గాయాలు

మెడను నోట కరిచి చిన్నారిని లాక్కెళ్లిన కుక్క
తల్లి కేకలు వేయడంతో పాపను వదిలి పరుగు
హైదరాబాద్ లోని నిజాంపేటలో దారుణం
ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాప



హైదరాబాద్ లో మూడేళ్ల చిన్నారిపై వీధికుక్క దాడి చేసింది. పార్కులో ఆడుకుంటున్న పాప మెడను నోట కరిచి లాక్కెళ్లే ప్రయత్నం చేసింది. తల్లితో పాటు అక్కడున్న జనం కేకలు వేయడంతో భయపడి వదిలిపెట్టింది. నిజాంపేటలోని బండారి లే- అవుట్ లో శుక్రవారం సాయంత్రం ఈ ఘోరం చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. నిజాంపేట బండారి లే అవుట్ లోని అఫిక్స్ అపార్ట్ మెంట్ లో శ్రీకాంత్ నాగసాయి దంపతులు నివసిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నాగసాయి తన కూతురు సోమశ్రీ (3) ని దగ్గర్లోని పార్కుకు తీసుకెళ్లారు. సోమశ్రీ ఆడుకుంటుంటే దగ్గర్లోనే నాగసాయి కూర్చున్నారు. ఇంతలో ఓ కుక్క తన పిల్లలతో వచ్చి సోమశ్రీ మెడను కరిచి లాక్కెళ్లసాగింది. దీంతో భయాందోళనకు లోనైన నాగసాయి కేకలు పెట్టింది. చుట్టుపక్కల వాళ్లు అదిలించడంతో భయపడిన కుక్క.. సోమశ్రీని వదిలేసి పారిపోయింది. తీవ్ర గాయాలపాలైన సోమశ్రీని చుట్టుపక్కల వారు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సోమశ్రీ చికిత్స పొందుతోంది. కాగా, అదే కుక్క అక్కడికి దగ్గర్లోని సాత్విక్ హోం అపార్ట్ మెంట్ వద్ద శ్యామల అనే ఆరేళ్ల పాపపై దాడి చేసేందుకు ప్రయత్నించింది. అక్కడున్న వారు కొట్టడంతో పారిపోయింది. అయితే, శ్యామలకు ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు చెప్పారు.

**దిల్ సుఖ్ నగర్ లో ఆరేళ్ల బాలుడిపై..**

శాంతినగర్ రాఘవేంద్ర నిలయం అపార్ట్ మెంట్ వద్ద ఆరేళ్ల బాలుడిపై వీధికుక్క దాడి చేసింది. ట్యూషన్ నుంచి స్నేహితులతో కలిసి ఇంటికి వెళుతున్న విశ్వ (6) ను వెంటపడి కరిచింది. అపార్ట్ మెంట్ వాచ్ మెన్ గా పనిచేస్తున్న బద్రినాథ్ కుమారుడు విశ్వ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ చదువుతున్నాడు. గురువారం రాత్రి ట్యూషన్ వెళ్లి వస్తుండగా కుక్క వెంటపడింది. సెల్లార్ లోపలికి వచ్చి మరీ కరిచింది. చిన్నారుల కేకలు విని బద్రినాథ్ వచ్చి కొట్టడంతో కుక్క పారిపోయింది. ఈ ఘటనలో విశ్వకు స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించినట్లు బద్రినాథ్ తెలిపాడు.

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

తెలుగు రాష్ట్రాలను చలి వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. తెలంగాణలో శని, ఆదివారాల్లో చలి తీవ్రత మరింత పెరగనుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తూర్పు ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి పెరుగుతుందన్నారు. రాత్రిపూట అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెప్పారు. ప్రజలు చలిమంటలు వేసుకుని కాలక్షేపం చేస్తున్నారు. తెల్లవారుజాము నుంచి రోడ్లను కమ్మేస్తున్న పొగమంచు మధ్యాహ్నానికి కూడా వీడడంలేదు. దీంతో చాలాచోట్ల పట్ట పగలు కూడా వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లాల్సి వస్తోంది. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాలలో చలి పంజాకు జనం వణికిపోతున్నారు. ఇటీవలి మిగ్జామ్ తుపాన్ తర్వాత ఉష్ణోగ్రతలు మరింత పడిపోయాయని అధికారులు చెబుతున్నారు. పాడేరులో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. రోడ్లపై రెండు అడుగుల దూరంలో ఏమున్నదీ కనిపించని పరిస్థితి నెలకొంటోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో బయట అడుగుపెట్టాలంటే భయపడుతున్నారు. మరో రెండు మూడు రోజులు చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కాగా, తిరుమలలో పొగమంచుకు తోడు వర్షం కురవడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. దట్టమైన పొగమంచు కారణంగా పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలలో వాహనాల రాకపోకలను టీటీడీ అధికారులు నిలిపివేశారు. శుక్రవారం సాయంత్రం నుంచే వాహనాలను ఆపేశారు. పొగమంచుతో ఘాట్ రోడ్డులో తిరుమల పైకి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

## బాలికపై లైంగిక దాడి కేసులో కోర్టు సంచలన తీర్పు..

# యూపీ బీజేపీ ఎమ్మెల్యేకు 25 ఏళ్ల జైలుశిక్ష

2014లో బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఎమ్మెల్యే రాందులార్ గోండ్
ఈ కేసులో ఇటీవల ఎమ్మెల్యేను దోషిగా తేల్చిన న్యాయస్థానం
నిన్న జైలు శిక్ష, రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు
అసెంబ్లీ సభ్యత్వాన్ని కోల్పోనున్న ఎమ్మెల్యే



బాలికపై అత్యాచారం కేసులో దోషిగా తేలిన ఉత్తరప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యేకు కోర్టు 25 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10 లక్షల జరిమానా విధించింది. ఘటన జరిగిన 9 సంవత్సరాల తర్వాత దోషిగా తేలి శిక్ష కూడా పడడంతో అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా ఆయన కోల్పోనున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సోన్‌భద్ర జిల్లాలోని దుద్ధి నియోజకవర్గ గిరిజన ఎమ్మెల్యే రాందులార్ గోండ్ 4 నవంబర్ 2014లో బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. దీనిపై మయోర్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. గతేడాది ఈ కేసు సోన్‌భద్రలోని ఎంపీ-ఎమ్మెల్యేల కోర్టుకు బదిలీ అయింది. ఈ కేసులో మంగళవారం అతడిని దోషిగా తేల్చిన న్యాయస్థానం.. నిన్న శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. 25 ఏళ్ల జైలు శిక్షతోపాటు పది లక్షల రూపాయల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని బాధితురాలికి అందజేయాలని ఆదేశించింది. గోండ్‌కు శిక్ష పడడంపై బాధిత బాలిక కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది. కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రజాప్రాతినిధ్య చట్టం కింద ఎమ్మెల్యే గోండ్‌పై అనర్హత వేటు పడనుంది.

## అయోధ్య రాముడ్ని దర్శించాలనుకునే భక్తులకు గుడ్‌న్యూస్..

# తొలి వంద రోజులు 1000కిపైగా రైళ్లు

జనవరి 19 నుంచి అందుబాటులోకి ప్రత్యేక రైళ్లు
దేశంలోని వివిధ నగరాల నుంచి పరుగులు
డిమాండ్‌ను బట్టి రైళ్ల సంఖ్యను మరింత పెంచే అవకాశం
50 వేల మంది ప్రయాణికులను తట్టుకునేలా అయోధ్య స్టేషన్ పునరుద్ధరణ



వచ్చే నెలలో అయోధ్య రామ మందిరం ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు భారతీయ రైల్వే శుభవార్త చెప్పింది. అయోధ్యను దర్శించుకునేందుకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం తొలి వంద రోజులు ఏకంగా 1000కిపైగా ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. దేశంలోని ప్రధాన నగరాల నుంచి ఇవన్నీ అయోధ్యకు పరుగులు తీయనున్నాయి. జనవరి 22న అయోధ్య రామమందిరం ప్రారంభం కానుండగా, 23న శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుంది. అదే రోజు నుంచి భక్తులకు ఆలయ దర్శనం అందుబాటులోకి వస్తుంది. అదే నెల 19 నుంచి రైళ్లు అందుబాటులోకి వస్తాయి. ఇవన్నీ ఢిల్లీ, ముంబై, పుణె, కోల్‌కతా, నాగ్‌పూర్, లక్నో, జమ్మూ సహా వివిధ ప్రధాన నగరాల నుంచి నడుస్తాయి. డిమాండును బట్టి రైళ్ల సంఖ్యను మరింత పెంచుతామని అధికారులు తెలిపారు. మరోవైపు, భక్తుల తాకిడిని తట్టుకునేలా అయోధ్య రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించారు. రోజుకు 50 వేల మంది వరకు రాకపోకలు సాగించే అవకాశం ఉండడంతో ఆ మేరకు దాని సామర్థ్యాన్ని పెంచారు. జనవరి 15 నాటికి ఇది పూర్తిగా అందుబాటులోకి వస్తుంది.

## జేబులో పేలిన ఫోన్.. భయంతో పరుగులు తీసిన స్థానికులు



గతంలో తరచూ మొబైల్ ఫోన్లు పేలిన ఘటనలు వెలుగులోకి వచ్చేవి. ఇటీవలి కాలంలో ఇలాంటి వార్తలు వినిపించడం లేదు. తయారీదారులు తీసుకుంటున్న భద్రతాపరమైన చర్యలే అందుకు కారణం కావొచ్చు. అయితే, తాజాగా గద్వాలలో ఫోన్ పేలిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో బాధితుడు ఎలాంటి గాయాలు కాకుండా తప్పించుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గద్వాలలోని బీసీ కాలనీకి చెందిన జయరాముడు కూరగాయాలు కొనేందుకు మార్కెట్ వచ్చాడు. ఈ క్రమంలో జేబులో ఉన్న ఫోన్ పేలిపోయింది. ఫోన్ భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఫోన్ పేలుడుతో భయపడిన స్థానికులు దూరంగా పరుగులు తీశారు. బాధితుడి ప్యాంటు కాలిపోయింది. జయరాముడు వెంటనే అప్రమత్తం కావడంతో ఎలాంటి గాయాలు లేకుండా తప్పించుకున్నాడు.

## ఉమ్మడి పాలనలో అన్యాయం జరుగుతోందనే తెలంగాణ తెచ్చుకున్నాం: పొన్నం ప్రభాకర్

గత యాభై ఏళ్ల చరిత్ర గురించి ఇప్పుడు అవసరంలేదన్న మంత్రి
తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందో మాట్లాడుకుందామని హితవు
కేటీఆర్ విమర్శలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్



ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందనే పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో గుర్తుచేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ వచ్చాక పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనుల గురించి మాట్లాడాలని కేటీఆర్ కు హితవు పలికారు. తెలంగాణలో గత ప్రభుత్వ కార్యకలాపాలపై మాట్లాడేందుకు ఏమీ కనిపించడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. పైన పటారం లోన లొటారం తరహాలో గత ప్రభుత్వం పాలించిందని, ఊపర్ షేర్వాణీ అందర్ పరేషానీ తీరులో పాలన జరిపిందని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా వాస్తవాలను మాట్లాడాలని అంతేకానీ మా తాతలు మీసాల మీద నిమ్మకాయలు నిలబెట్టారని చెబితే కుదరంటూ పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.

## కుత్బుల్లాపూర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత.. కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు స్థానికుల యత్నం

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. అధికారులను అడ్డుకున్న స్థానికులు ఆత్మహత్యకు యత్నించారు. స్థానిక దేవేందర్‌నగర్, బాలయ్య బస్తీలో వెలసిన అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రయత్నించారు. జేసీబీలతో కూల్చివేత మొదలుపెట్టడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. కూల్చివేతలు అడ్డుకునేందుకు స్థానికులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, స్థానికులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. భారీగా మోహరించిన పోలీసులు వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారు.. ఈ క్రమంలో స్థానికుల్లో కొందరు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేశారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# విజయానికి తిరుగులేదు, ఓటమి శాశ్వతం కాదు!

'నథింగ్ సక్సీడ్స్ లైక్ సక్సెస్' అంటాడు రచయిత అలెగ్జాండర్ డ్యూమాస్. విజయాన్ని మించిన విజయం లేదు, విజయం మరింత విజయాన్ని అందిస్తుంది అని దీని అర్థం. అలాగే, 'ఫెయిల్యూర్స్ ఆర్ ది పిల్లర్స్ టు సక్సెస్' అని మరో ఆసక్తికరమైన సామెత ఉంది. అపజయాలే విజయానికి మూలస్తంభాలని అర్థం. అంటే ఓడిపోయిన వ్యక్తి తన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, విజయం దిశగా మార్గం సుగమం చేసుకోవడానికి ఆ ఓటమిని ఒక అవకాశంగా వాడుకోవచ్చు. విజయపథంలో సాగుతున్న వ్యక్తికి ఓటమి అనేది నిజానికి 'తాత్కాలికంగా అచేతనావస్థలో ఉన్న విజయం' మాత్రమే అనుకోవచ్చు. ఇటీవల వెల్లడైన రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలలో ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ భారీ విజయం, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ అపజయం... ఈ రెండింటికీ కూడా పై రెండు సామెతలనూ వర్తింప చేయవచ్చు. లక్ష్యాన్ని, ధ్యేయాన్ని వదలకుండా నిరంతరం పోరాడుతూ, కృతనిశ్చయంతో కోరుకున్న విజయాన్ని సాధించారు రేవంత్ రెడ్డి. ఇక కేసీఆర్ విషయానికొస్తే ఎన్నికల్లో సంభవించిన ఈ ఓటమి, 'తాత్కాలికంగా అచేతనావస్థలో ఉన్న విజయం' మాత్రమే. విజయం దిశగా రాజకీయ ప్రస్థానాన్ని జడ్పీటీసీ సభ్యుడిగా, ఆ వెంటనే స్వతంత్ర అభ్యర్థిత్వంతో ఎమ్మెల్సీగా ప్రారంభించిన రేవంత్ రెడ్డి కోడంగల్ నియోజకవర్గం శాసనసభ స్థానానికి 2009, 2014 ఎన్నికలలో వరుస విజయాలు సాధించారు. అదే కొడంగల్ నియోజకవర్గం నుంచి తన మొదటి ఓటమిని 2018 శాసనసభ ఎన్నికల్లో రుచి చూశారు. 'ఫెయిల్యూర్స్ ఆర్ ది పిల్లర్స్ టు సక్సెస్' అన్నట్టుగా ఆ తరువాత ఆరు నెలలకే జరిగిన లోక్?సభ ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి గెలిచి, విజయం వైపు గొప్ప పునరాగమనం చేశారు. క్రమేపీ రేవంత్ రెడ్డి 'విజయం మరింత విజయాన్ని అందిస్తుంది' అన్న నానుడిని నిజం చేస్తూ రెండున్నరేళ్ళ క్రితం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడుగా నియమితులైనప్పటి నుంచి ఒక స్థిరమైన, ఆచరణాత్మకమైన రాజకీయ వ్యూహంతో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించారు. ఏ కొడంగల్ శాసనసభ స్థానంలో 2018లో ఓటమిపాలయ్యారో అక్కడి నుంచే అఖండ విజయం సాధించారు. ఎన్టీఆర్ టీడీపీని 1989 ఎన్నికలలో ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు నాయుడు టీడీపీని 2004 ఎన్నికలలో ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిలకు దీటుగా, కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని 2023 ఎన్నికలలో ఓడించి తన ప్రత్యేకతను నిరూపించుకున్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా, రెండు పర్యాయాలు ఎన్నికై అత్యంత విజయవంతమైన ముఖ్యమంత్రిగా పాలన అందించిన కేసీఆర్ రాజకీయ ప్రస్థానం 1983 శాసనసభ ఎన్నికలలో సిద్దిపేట నియోజకవర్గం నుంచి పరాజయంతో మొదలైంది. అయితే ఆ తరువాత కేసీఆర్ విజయ పరంపర నిరాటంకంగా ఇటీవలి 2023 ఎన్నికల వరకూ కొనసాగింది. ఏ ఎన్నికల్లోనూ, ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. తన మొదటి ఓటమి నుంచే తర్వాతి విజయాలకు మార్గం నిర్దేశించుకున్నారు. మొదటి ఎన్నికల విజయాన్ని 1985 శాసనసభ మధ్యంతర ఎన్నికలలో సిద్దిపేట నియోజకవర్గం నుంచే నమోదు చేసుకున్నారు. ఇక అప్పటి నుంచి ఆయన ప్రస్థానం 'నథింగ్ సక్సీడ్స్ లైక్ సక్సెస్' అన్న రీతినే సాగింది. ఆ తరువాత కేసీఆర్ వరుసగా నాలుగు పర్యాయాలు 1985 నుంచి 1999 వరకు జరిగిన ఎన్నికలలో సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాలలో పనిచేశారు. కొంతకాలం ఉపసభాపతిగానూ పని చేశారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం తరువాత కేసీఆర్ విజయగాథ కొనసాగి స్థిరపడ్డది. 2004 ఎన్నికలలో ఐదవసారి సిద్దిపేట ఎమ్మెల్యేగా, మొదటిసారి కరీంనగర్ ఎంపీగా ఎన్నికయ్యారు. ఎంపీ స్థానాన్ని ఉంచుకుని, కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వంలో మంత్రి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ విసిరిన సవాలుకు దీటుగా రాజీనామా చేసి 2006 ఉపఎన్నికలో గెలిచారు. 2009 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానం నుండి లోక్?సభకు ఎన్నికయ్యారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన అనంతరం 2014 ఎన్నికలలో గజ్వేల్ శాసనసభ స్థానానికి, మెదక్ పార్లమెంట్ స్థానానికి పోటీచేసి రెండు చోట్లా విజయం సాధించారు. ఆయన నేతృత్వంలోని టీఆర్ఎస్ తెలంగాణలోని 119 స్థానాలకు గాను 63 (మెజారిటీ), 17 లోక్?సభ స్థానాలకు గాను 11 గెలిచింది. జూన్ 2, 2014న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, నాలుగున్నర సంవత్సరాల తరువాత శాసనసభను రద్దుచేసి నవంబర్ 2018లో జరిగిన ఎన్నికలలో 88 స్థానాలను గెలిచి అఖండ విజయం సాధించారు. మరోమారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తొమ్మిదిన్నరేళ్ళలో కేసీఆర్ సారథ్యంలోని 'ఎనేబ్లింగ్ గవర్నెన్స్' ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అపూర్వమైన సంపద, శ్రేయస్సు చేకూరినప్పటికీ, అన్ని ప్రామాణికాలలో అసాధారణమైన వృద్ధి నమోదు అయినప్పటికీ, ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ప్రాధాన్యత ఇచ్చి విజయాన్ని చేకూర్చారు. కేసీఆర్ స్వయంగా నలభై ఏళ్ళ తర్వాత ఎమ్మెల్యేగా రెండో ఓటమిని చవి చూశారు. కామారెడ్డిలో ఓడి, గజ్వేల్‌లో గెలిచారు. బహుశా ప్రజలు కోరుకున్న దానికంటే, అవసరాలను మించి కేసీఆర్ వారికి ఇచ్చారేమో! ప్రభుత్వాలు పథకాల రూపకల్పనకు ముందు, అమలుకు ముందు, అవి ప్రజలకు ఏ మేరకు అవసరమో అనే విషయంలో శాస్త్రీయ విశ్లేషణ చేయాలేమో! ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన ఆరు గ్యారంటీల అమలుకు ముఖ్యమంత్రి చేసిన మొదటి సంతకం ద్వారా, కేబినెట్ తీర్మానం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేసీఆర్ బాటలోనే (బహుశా) సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకోకుండా, వర్తమాన ఆర్థిక పరిస్థితిని పూర్తిగా అధ్యయనం చేయకుండా, అవసరాల అంచనా లేకుండా, ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఆరు గ్యారంటీల అమలుకు ముందుకు పోవడం కొంచెం విశ్లేషించాల్సిన అంశమే. కాకపోతే, కొంచెం జాగ్రత్తగా, ఆరు గ్యారంటీలలో రెండు మాత్రమే, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యపరిమితి రూ.10 లక్షలకు పెంపు మాత్రమే, ప్రస్తుతానికి అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించడం హర్షించదగ్గ విషయం.

ప్రజాస్వామ్యంలో నిరంతర మార్పు సర్వసాధారణం. మకుటంలేని మహారాణిగా మన్ననలు అందుకున్న ఇందిరాగాంధీ 'గరీబీ హటావో', 'బ్యాంకుల జాతీయీకరణ' వంటి ప్రజాకర్షక నినాదాలు ఇచ్చినప్పటికీ, ఎమర్జెన్సీ అనంతరం 1977లో జరిగిన ఎన్నికలలో తాను పోటీ చేసిన స్థానంలో పరాజయం పాలవడమేగాక, కాంగ్రెస్ పార్టీని పరాజయం దిశగా నడిపించింది. అయితే ఆమెను, ఆమె పార్టీని ఓడించిన జనతా అంతర్గత కుమ్ములాటలో బలహీనపడి, ప్రభుత్వం కూలిపోవడంతో, ఇందిరాగాంధీ దిగ్విజయంగా తిరిగి అధికారంలోకి రాగలిగింది. 1983 ఎన్నికల్లో ఎన్టీరామారావు అఖండ విజయం సాధించినప్పటికీ, 1989 ఎన్నికల్లో ఆయన స్వయంగా ఒక నియోజకవర్గంలో ఓటమి పాలై, కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పచెప్పారు. ఇలా ఎవరికైనా జయాపజయాలు మామూలే. కాకపోతే ఎందుకు ఒకరు గెలుస్తారు, మరెందుకు ఇంకొకరు ఓడుతారు అనేది జవాబులేని ప్రశ్న. ఎవరైనా చేయగలిగింది జయాపజయాలను సమతుల్యంగా పరిగణించి ముందుకు సాగిపోవటమే!

# వర్షాలు పడుతున్నాయి.. జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

## 200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య

## 650 మిలియన్ల మంది ఊబకాయులే!

## హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు

## ఊబకాయులను వెంటాడే మధుమేహం!



ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

# మతి పోగొట్టే అందాల స్కిన్ షో

యూట్యూబర్ గా, మోడల్ గా, సోషల్ మీడియా ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుని ఇండస్ట్రీలో నటిగా ఎంట్రీ ఇచ్చిన వారు చాలా మంది ఉన్నారు. అందులో మిథిలా పాల్కర్ ఒకరు అనడంలో సందేహం లేదు. రెండు పదుల వయసు కూడా నిండకుండానే సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి మెప్పించింది. యూట్యూబ్ ద్వారా, మోడల్ గా పలు యాడ్స్ లో నటించడం ద్వారా ఎంతో పాపులారిటీని సొంతం చేసుకున్న మిథిలా హిందీ మరియు ఇతర సౌత్ ఇండియన్ భాషల్లో నటిస్తూ నటిగా మంచి మార్కులు దక్కించుకుంటూ ఉంది. గత ఏడాది ఓరి దేవుడా సినిమా తో తెలుగు ప్రేక్షకుల ముందుకు ఈ అమ్మడు వచ్చిన విషయం తెల్సిందే.సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా చాలా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో ఉంటూ వస్తుంది. తాజాగా మరోసారి వీపు అందాలను చూపిస్తూ కుర్రకారుకి మతి పోగొట్టేస్తోంది. ఈ రేంజ్ లో అందంగా ఉన్నా కూడా ఫిల్మ్ మేకర్స్ ఆ రేంజ్ లో ఆఫర్లు ఇవ్వడం లేదు అంటూ కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

హీరోయిన్ గా మిథిలా పాల్కర్ వచ్చిన ప్రతి ఒక్క సినిమా కు ఓకే చెప్పకుండా మంచి కథ మరియు పాత్రకు ప్రాముఖ్యత ఉన్న సినిమాలకు మాత్రమే ఓకే చెబుతోంది. ముందు ముందు కూడా ఈ అమ్మడు మంచి సినిమాలు, పాత్రలతో రావడం మాత్రమే కాకుండా ఇలా అందంగా కనిపించి కన్నుల విందు చేస్తుందని ప్రేక్షకులు నమ్మకంతో ఉన్నారు.





సాక్షి మాలిక్ యొక్క ఎథెరియల్ ఎలిగాన్స్: యాన్ ఏంజెలిక్ ఆరా



త్రిధా చౌదరి పండుగ లుక్‌లో వైబ్రెంట్‌గా కనిపిస్తోంది!



## చూస్తే మతిపోవడం ఖాయం

సహాయ దర్శకురాలిగా హిందీ సినీ పరిశ్రమలో అడుగు పెట్టిన శర్వరి దాదాపు అయిదు సంవత్సరాల తర్వాత నటిగా హిందీ ప్రేక్షకులకు పరిచయం అయింది. టెక్నీషియన్ గా మంచి పేరు దక్కించుకోవాలి అనుకున్న శర్వరి వాగ్ యొక్క అందం సోషల్ మీడియా ద్వారా పాపులారిటీని సొంతం చేసుకోవడం తో నటిగా అడుగులు వేసిందని అంటూ ఉంటారు. 2021లో బంటీ ఔర్ బబ్లీ 2 సినిమాతో బాలీవుడ్ లో అడుగు పెట్టిన ఈ అమ్మడికి అందం విషయంలో మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా వెబ్ సిరీస్ ద్వారా కూడా మెప్పించి మంచి భవిష్యత్తు ఉంది అని నిరూపించుకుంది. ప్రస్తుతం వచ్చిన ప్రతి ఆఫర్ ని ఒప్పేసుకోకుండా ఆచితూచి అడుగులు వేస్తోంది.

ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటో లు వైరల్ అవుతున్నాయి.

తాజాగా మరోసారి సన్నని నడుము అందంతో క్లీ వేజ్ షో చేస్తూ ఫోటోలకు ఇచ్చిన ఫోజ్ లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. శర్వరి షేర్ చేసిన ఈ ఫోటోలు సౌత్ లో కూడా నెటిజన్స్ తో లైక్ కొట్టించుకుంటున్నాయి అనడంలో సందేహం లేదు. స్టార్ హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా ఉన్న శర్వరి ఇంకాస్త ముందుగా హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఉంటే బాగుండేది అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే, మరి కొందరు ముందు ముందు బాలీవుడ్ లో ఈ అందగత్తె మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పేరు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అనిపిస్తోంది అంటున్నారు